

## ఇంద్రధనుసు చీరకట్టి!

పెరూ దేశంలోని ఆండిస్ పర్వత శ్రేణిలో ఈ రంగుల కొండ ఉంది. దీనిని వినికుంకా మౌంటెయిన్ అని పిలుస్తారు. సముద్రమట్టానికి 5వేల మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పర్వతం వర్ణరంజితంగా దర్శనమిస్తుంది. ఏడు రంగుల వరుసలతో ఉంటుంది. కాబట్టి దీనిని ఇంద్రధనుస్సు పర్వతం అని కూడా పిలుస్తారు. ఈ గిరి ఉపరితలంపై ఖనిజాల పొందికే ఈ రంగుల వరుసలకు కారణమని జియాలజిస్టులు చెబుతున్నారు. ఎర్రమట్టి, ఇసుకరాయి, సున్నపురాయి, బంకమట్టితోపాటు ఇనుము, మెగ్నీషియం, సల్ఫర్, క్యాల్షియం కార్బొనేట్ అధికంగా ఉన్న రాళ్లు ఉపరితలంలో కొన్ని వరుసలుగా ఉంటాయి. ఆ మూలకాలకు, పదార్థాలకు ఉండే సహజమైన రంగులే.. వినికుంకాను ప్రత్యేకంగా నిలబెట్టాయన్నమాట.